## మందకృష్ణమాదిగను కలిసిన కౌన్సిలర్ మల్లికార్జున



తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగను శనివారం తాడిపత్రి పట్టణంలోని 30వవార్డు కౌన్సిలర్ మల్లికార్జున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. అనంతపురంలో జరిగిన మాదిగల ఆత్మీయ సభకు మందకృష్ణమాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణమాదిగకు కౌన్సిలర్ మల్లికార్జున పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు.

**మందకృష్ణమాదిగకు పుష్పగుచ్ఛం ← అందచేస్తున్న మల్లికార్జున**

## ఎరువుల దుకాణాల తనిఖీ

యాడికి, నవంబర్ 16 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని ఎరువుల దుకాణాలను శనివారం తాడిపత్రి సహాయ వ్యవసాయ సంచాలకులు చంగల్‌రాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల దుకాణంలో లైసెన్స్‌లు, స్టాకు వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల ద్వారా ఎరువులు కొనుగోలు జరుగుతున్నాయా లేదా అన్న కోణంలో విచారణ చేశారు. కొనుగోలుపై రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు రైతులకు ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని విరుద్ధంగా ఎవరైనా డీలర్లు ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో కార్డెన్‌సెర్చ్

పెద్దవడుగూరు, నవంబర్ 16 ప్రభాతవార్త



ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్న ఎస్ఐ

మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో శనివారం ఎస్ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లోని రౌడీషీటర్లు, ట్రబుల్‌మాంగర్స్ ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరూ గొడవలకు పాల్పడరాదని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు వుంటే పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలన్నారు. ఎక్కడైనా పేకాట, మట్కా వంటివి జరుగుతుంటే 940796826కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ గ్రామస్తులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ నబీరసూల్, కానిస్టేబుల్ సుధాకర్‌నాయక్, ఈశ్వర్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథస్వామి

తాడిపత్రిరూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని ఆలూరు కోనలో వెలసిన శ్రీరంగనాథ స్వామి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీకమాసం మూడవ శనివారం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. హాజరైన మహిళలు ఆలయం ఆవరణలో దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఘనంగా గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణసభ



కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా తాడిపత్రిశాఖ గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణసభను ఘనంగా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఉద్యమకారులైన డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, వావిలాల గోపాలకృష్ణయ్య, తదితరులు గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవలను గ్రంథాలయ అధికారి బి.రవికుమార్‌నాయుడు కొనియాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలను ఈ విజ్ఞాన నిలయాలను ఉపయోగించుకుని విద్యార్థినీ, విద్యార్థులు అభివృద్ధి చెందాలని ఆయన పేర్కొన్నారు. అజ్ఞానాన్ని తొలగించే ఒక జ్ఞానజ్యోతి గ్రంథాలయమని కొనియాడారు. తదుపరి జనగణమన జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు. విద్యార్థినీ, విద్యార్థులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్.వీరారెడ్డి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## 18 నుండి ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం

పుట్లూరు, నవంబర్ 16 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ఎంపిడిఒ, తహశీల్దార్ ప్రత్యేక చొరవతో మండలంలోని కడవకల్లు జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ఈ నెల 18వతేదీ నుండి ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎంఇఒ శ్రీదేవి తెలిపారు. ఈ ఆధార్ కేంద్రంలో పిల్లల సర్‌నేమ్ నమోదు, పిల్లల సరైన పేరు నమోదు, పిల్లల సరైన పుట్టిన తేదీ నమోదు, పిల్లల ఆధార్‌లో సరైన జెండర్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావునా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పిల్లల ఆధార్‌లో మార్పులకు సంబంధించి వారి తల్లిదండ్రులకు తెలియచేయాలని ఎంఇఒ తెలిపారు.

## పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

తలుపుల,నవంబర్16,ప్రభాతవార్త:

సమాజ శ్రేయస్సు కోసం పాటు పడుతూ ఆర్థిక,రాజకీయ,సామాజిక తదితర అంశాలపై వాస్తవాలను వెలికి తీసి ప్రజల ముందుంచే పాత్రికేయులకు అన్ని పార్టీల మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే పాత్రికేయులు సమాజానికి మూల స్థంభాలాంటి వారని తెలిపారు.

## రెండు బైకులు ఢీ - ఇరువురికి గాయాలు



ప్రమాదంలో గాయపడిన నాగరాజు లక్కిరెడ్డి రవితేజ

తాడిపత్రి రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని సజ్జలదిన్నె గ్రామం నుండి కావేరిసముద్రం గ్రామానికి వెళ్లే రహదారిలో శనివారం రెండు బైకులు ఢీ కొన్ని సంఘటనలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. రెండు బైకుల్లో ప్రయాణిస్తున్న ఇరువురు వ్యక్తులు ప్రమాదవశాత్తు పరస్పరం ఢీ కొనడంతో యాడికి మండలం చందన గ్రామానికి చెందిన నాగరాజు, తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామానికి చెందిన లక్కిరెడ్డి రవితేజలు గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## మడ్డిపల్లిలో కేబుల్‌వైరు చోరీ



బోరు వద్ద పరిశీలిస్తున్న సిఐ సత్యబాబు

పుట్లూరు, నవంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని మడ్డిపల్లి గ్రామంలోని అరటితోటల వద్ద బోర్లకు ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు రైతులు తెలిపారు. విషయం తెలుసుకున్న పుట్లూరు సర్కిల్ సిఐ సత్యబాబు తన సిబ్బందితో కలిసి మడ్డిపల్లి గ్రామానికి వెళ్లి దొంగతనం జరిగిన రైతుల అరటితోటలోని బోర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రైతులు ధైర్యంగా వుండాలని జిల్లా ఎస్‌పి జగదీష్, అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేశామని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని సిఐ రైతులకు భరోసా కల్పించారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

తాడిపత్రిరూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గీత

మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గీత (24) అనే యువతి మృతి చెందింది. వివరాలు ఇలా వున్నాయి. గీత అతని సోదరుడు నారాయణరెడ్డి ఇద్దరూ కలిసి వెంకటరెడ్డిపల్లికి బైకులో వెళుతుండగా బండలలోడుతో వస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు వారిని ఢీ కొంది. ఈ సంఘటనలో గీత అక్కడికక్కడేమృతి చెందగా నారాయణరెడ్డి తలకు గాయాలయ్యాయి. అతన్ని 108లో చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు.

## టిసి వరుణ్‌ను కలిసిన శ్రీకాంత్‌రెడ్డి



టిసి వరుణ్‌ను కలిసిన కదిరి శ్రీకాంత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

అహుడా ఛైర్మన్‌గా ఎన్నికైన జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌ను జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురంలోని టిసి వరుణ్ నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తరుపున ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటామని తెలియచేశారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు




యల్లనూరు, నవంబర్ 16 ప్రభాతవార్త

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ సిఐ సత్యబాబు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ముందుగా అనుమానం వున్న వారి ఇళ్లల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమస్యలు లేకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. చిన్న చిన్న సమస్యలకు గొడవలు పడడం, గ్రూపు రాజకీయాలు చేయడం వంటివి చేయకూడదన్నారు. ఏవైనా సమస్యలు వుంటే పోలీసుల దృష్టికి తీసుకరావాలన్నారు. అలా కాకుండా చట్టాన్ని అతిక్రమిస్తే తమదైనశైలిలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీరామ్‌ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, నవంబర్ 16 ప్రభాతవార్త

వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను ఆదుకుంటామని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నియోజకవర్గంలోని మండలాల తహశీల్దార్లు, వ్యవసాయాధికారులతో ఫోన్ ద్వారా సమీక్ష చేశారు. పలు గ్రామాల్లో రైతులు పండిస్తున్న పంటలు చేతికొచ్చే సమయంలో వర్షం వల్ల పంట నష్టం జరిగిందని ధాన్యం తడిసిపోయిందని అలాగే పంటలు నేలవాలాయని వర్షాలకు పంట నష్టం జరిగిన ప్రతి రైతు పేరు నమోదు చేసి జరిగిన పంట నష్టం అంచనా వేసి నివేదికలు పంపాలని అధికారులను ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులను అన్ని విధాలా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

## మున్సిపల్ స్క్రాప్ వాహనాల వేలం

తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్‌ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్క్రాప్ వాహనాలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో పాడైపోయిన 8 చెత్త వాహనాలు స్క్రాప్ కింద వేలంపాట నిర్వహించినట్లు మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ తెలిపారు. చంద్ర, రంగన్నలు వాహనాల వేలం పాట దక్కించుకున్నారు. దీంతో మున్సిపాలిటీకి 3.80 లక్షల రూపాయల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- కదిరి ఆర్,డీ,టి రీజనల్ డైరక్టర్ శాంతమ్మ



మాట్లాడుతున్న రీజినల్ డైరెక్టర్

తలుపుల,నవంబర్16,ప్రభాతవార్త

జాతీయ సేవాధికారి సంస్థ ఆద్వర్యంలో తలుపుల ఆర్,డీ,టి కార్యాలయం నందు మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు కదిరి ఆర్,డీ,టి రీజనల్ డైరక్టర్ శాంతమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.మహిళలకు ఈ మధ్య కాలంలో ఎక్కువగా అత్యాచారాలకు గృహ హింస వంటి వాటిల్లో ఎక్కువగా ఇబ్బందులు జరుగుతున్నాయి,వీటన్నిటి మీద అవగాహన కలిగి ఉండాలన్నారు.లాయర్లు నరసింహులు,లోకేశ్వరరెడ్డి,ఆర్,డీ,టి ఎటియల్ లక్ష్మన్న, ఐటిడియస్ సూపర్‌వైజర్స్ నిహారిక,దీప కలావతి పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి



తాసిల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం ఇస్తున్న పాత్రికేయులు

ఓబులదేవరచెరువు, నవంబర్ 16, ప్రభాతవార్త

నల్లచెరువులో ఓ దినపత్రిక విలేఖరి పై దురుసుగా ప్రవర్తించిన బీసీ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలంటూ శనివారం ఓడి చెరువు పాత్రికేయుల బృందం తాసిల్దార్ అనంత చారి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు వసంతం భుజంగరావు, సీనియర్ పాత్రికేయులు షాజహాన్,లక్ష్మన్నలు మాట్లాడుతూ వాస్తవాలను వెలికి తీసి విద్యార్థుల సమస్యలను గుర్తించి వార్తలు రాసిన విలేకరి పై దురుసుగా ప్రవర్తించ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పిలవబడే పత్రికా వ్యవస్థ పై ఇలా దిగజారుడుగా వ్యవహరించడం సదరు వార్డెన్ కు తగదని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఓడి చెరువు పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్దల గోపీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంచపు శ్రీనివాసులు రంగప్ప, చంద్రశేఖర్ రెడ్డి, ఆదిమూర్తి, మోమిన్ ఫయాజ్, విశ్వనాథరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాళ నరసింహులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘనంగా నివాళులు

కదిరి, నవంబర్ 16 ప్రభాతవార్త



చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న గ్రంథాలయ శాఖ అధికారి

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగాశనివారం కదిరి గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో గ్రంతాలయ ఉద్యమకారులు శ్రీగాడిచెర్ల సర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథ్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారు చేసిన సేవలను గ్రంథాలయ శాఖ అధికారి కృష్ణ కిషోర్‌రెడ్డి పాఠకులకు, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠకులు,విద్యార్థులు,సిబ్బ ంది ఖాండ్‌బాషాలు పాల్గొన్నారు.

## కందిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



కందిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

నంబులపూలకుంట, నవంబర్ 16 ప్రభాతవార్త

మండలంలో దాదాపు 1741 ఎకరాలలో రైతులు కంది పంట సాగు చేస్తున్నారు.ప్రస్తుతం కంది పంట పూత, పిందె దశలలో ఉన్నది ఇప్పటికే చాలా గ్రామాల్లో పంటను పరిశీలించినప్పుడు ఆకు చుట్టుపురుగు లేదా పూత పురుగు, అలాగే కాయ తొలుచు పురుగు, రసం పీల్చే పురుగులు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించడం జరిగింది. కనుక త్వరితగతిన సమగ్ర సస్యరక్షణచర్యలు మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి తెలిపారు. నివారణచర్యల్లో భాగంగా ఆకు లేదా పూత చుట్టు పురుగు నివారణకు 2చన/1లీటర్ నీటికి, కాయతొలుచు పురుగు నివారణకు లాంబాడా సైహలో త్రిన్ 1ఎంఎల్/1లీటర్ లేదా ఇండిక్స కార్బ్ 1ఎంఎల్/లీ నీటికి, అలాగే మచ్చల పురుగు,రసం పీల్చే పురుగుల నివారణకు నోవాల్యూరోస్ 1ఎంఎల్/1లీనీటికి లేదా ఏమమీకిన్ బెంజాయేట్ 0.4జి/1లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు. అలాగే యూరియా 2శాతం లేదా 19:19:19 (1శాతం) లేదా పొటాషియం నైట్రేట్ (1శాతం)ను పూతకు ముందు, కాయ దశలలో పిచికారి చేయాలి అని సూచించారు.

## బాలల హక్కుల వారోత్సవాలు



గేమ్స్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న ఉపాధ్యాయులు

నల్లచెరువు, నవంబర్ 16 ప్రభాతవార్త

బాలల హక్కు పరిరక్షణ కొరకు బాలల చట్టాలు, బాలల హక్కుల వారోత్సవాలు పురస్కరించుకొని శనివారం మహిళా మరియు శిశు సంక్షేమశాఖ శ్రీ సత్యసాయిజిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి సుధావరలక్ష్మి ఆదేశాలను మరియు జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ మహేష్ ఆదేశాలను అనుసరించి నల్లచెరువు మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల యందు బాలల హక్కులు మరియు చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగంగా పిల్లలకు బాల్య వివాహాలు వలన జరిగే అనర్థాలు, అమ్మాయి చదువు ఆవశ్యకత అంశాలపై అవగాహన కల్పించడం మరియు పిల్లలకి గేమ్స్ కండక్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం నుండి సోషల్ వర్కర్ వనజాక్షి, కస్తూరిబా గాంధీ స్కూల్ ఎస్ఓ శిరీష, ఔట్రీచ్ వర్కర్ లక్ష్మిప్రసన్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం



మందకృష్ణ మాదిగకు స్వాగతం పలుకుతున్న ఎంజెఎఫ్ నాయకులు యల్లమరాజు

కదిరి, నవంబర్ 16 ప్రభాతవార్త

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు శనివారం సత్యసాయి జిల్లా మహాజన జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షులు యల్లమరాజు ఆధ్వర్యంలో బాగేపల్లి టోల్‌గేట్ వద్ద ఘన స్వాగతం పలికారు. 30 సంవత్సరాలుగా మాదిగ దండోరా ఉద్యమానికి ముందుండి పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సమంజసమని సుప్రీం కోర్టులో తీర్పును వెలువరించారు.మాదిగలు అణచివేత, అంటరానితనం స్థాయి నుంచి మాదిగలకు ఆత్మగౌరవాన్ని కల్పించిన పోరాట యోధుడు మందకృష్ణకు అభినందనలు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకేంద్రంలో జరుగుతున్న మాదిగల ఆత్మీయ సదస్సుకు విచ్చేస్తున్న మందకృష్ణ మాదిగకు టోల్‌గేట్ వద్ద ఆంధ్ర, సరిహద్దుప్రాంతంలో మాదిగలు పెద్ద ఎత్తున గజమాలతో సత్కరించి పూల వర్షంకురిపించారు. కార్యక్రమంలో నరసింహులు, నవీన్, బాబయ్య, ఆనంద్, లక్ష్మన్న, వెంకటేష్, ఆంజినేయులు, గంగన్న, శ్రీనివాసులు, ఎర్రదొడ్డప్పలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు న్యాయం చేస్తాం..

- డిఎస్పీ శివనారాయణస్వామి



డిఎస్పీతో మాట్లాడుతున్న ఏపియుడబ్ల్యూజే నాయకులు

కదిరి, నవంబర్ 16 ప్రభాతవార్త

నల్లచెరువులో ఓ దినపత్రిక పాత్రికేయునిపై స్థానిక బిసి హాస్టల్ వార్డెన్ అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు అతనిపై అక్రమంగా కేసు నమోదు చేయించిన విషయంపై శనివారం స్థానిక డిఎస్పీ శివనారాయణస్వామిని ఏపియుడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఖాదీసాదిక్‌వలీ, సీనియర్ పాత్రికేయులు అమృత్‌రాజ్‌లు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాస్తవాలు వెలికితీసి విద్యార్థుల సమస్యలను గుర్తించి వార్తలు రాసిన పాత్రికేయునిపై దురుసుగా ప్రవర్తించడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజా స్వామ్యంలో నాలుగో స్తంభంగా పిలవబడే పత్రికా వ్యవస్థపై ఇలా దిగజారి వ్యవహరించడం ఆ వార్డెన్‌కు తగదన్నారు. ఇలాంటి వార్డెన్‌పై తక్షణమే కేసు నమోదు చేయాలని డిఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. విషయంపై డిఎస్పీ స్పందించి జర్నలిస్టులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డిఎస్పీని కలిసిన వారిలో బాబాఫరూఖ్, ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్త కార్యదర్శి జానీ, సీనియర్ పాత్రికేయులు అమర్‌నాథ్, హరికుమార్ రాయల్‌లు పాల్గొన్నారు.

## ఈ నెల 18న ఇంటి స్థలాలకై సిపిఐ ధర్నా



కరపత్రాలు విడుదల చేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్

కదిరి, నవంబర్ 16 ప్రభాతవార్త

భారత కమ్యునిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న ఇంటి స్థలాలకై ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా కార్యక్రమంలో వేమ యాదవ్ మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం హయాంలో నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు, పట్టణప్రాంతాల్లో ఒక సెంటు చొప్పున ఇంటిస్థలాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున మంజూరు చేస్తామని మాటిచ్చారన్నారు. ప్రభ/త్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే కానీ, సిమెంట్, ఇటుకలు, ఐరన్, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన దృష్ట్యా రూ.5 లక్షలకు పెంచి గృహ నిర్మానాన్ని మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 18వ తేదిన పేదల ఇళ్ల స్థలాలకై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ/వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళనలు చేపడుతామని, ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొనిజయప్రదం చేయానలి ఆయన కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు లియాకత్, మధునాయక్, షేష మహేంద్ర, ఆదెప్ప, కొండనాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



విద్యార్థుల చేత కవితలను చదివించిన లైబ్రేరీ అధికారి ప్రసాద్ నాయక్

నల్లచెరువు, నవంబర్ 16 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని గ్రంథాలయ వారోత్సవాల్లో రెండవ రోజు భాగంగా శనివారం గ్రంథాలయ అధికారి ప్రసాద్‌నాయక్ నల్లచెరువు యూపీస్కూల్ పాఠశాల విద్యార్థులచేత కవితలను చదివించడం, గ్రంథాలయం మహనీయులను స్మరించుకోవడం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ నాయక్, పాఠకులు, చందాదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలపాటిదిన్నె ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు, నవంబర్ 16 ప్రభాతవార్త

నల్లచెరువు మండల పరిధిలోని ప్రత్యక్షగాంచిన శ్రీ పాలపాడు దిన్నే ఆంజినేయస్వామి దేవస్థానమునకు దేవస్థానం ఆలయ ఈఓ రవీంద్రరాజు, ఆలయ అర్చకులు ఆంజినేయులుదాస్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా శ్రీ ఆంజినేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



శ్రీ పాలపాటిదొన్నె ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించాలి



కరపత్రాలను విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

**గుంతకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 18న గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని కసాపురం గ్రామంలో శనివారం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, మండల కార్యదర్శి రాముడురాయల్ మాట్లాడుతూ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం గత ప్రభుత్వం ఇచ్చిన 1.80 లక్షలు ఏమూలకు సరిపోలేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల శాఖాకార్యదర్శులు నాగరాజు, దండు గోవిందు, గురుస్వామి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీశనీశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు

**అమరాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త**



విశేష అలంకరణలో దేవాలయం



కలశాలను ఏర్పాటు చేసిన దృశ్యం

మండలంలోని ఆలదపల్లి గ్రామంలోని శ్రీశనీశ్వరస్వామి దేవాలయంలో విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. వేదపండితుల ఆధ్వర్యంలో గణపతి ప్రార్థనతో పాటు పుణ్యాహ దీక్షహోమం, కలశస్థాపన, తదితర ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పెద్దలు దేవాలయం కమిటీ సభ్యులు గ్రామ యువకులు దాతల సహకారంతో శ్రీశనీశ్వరస్వామి దేవాలయాన్ని సుందరంగా బృహత్తర సంకల్పంతో దాదాపు 80 లక్షల రూపాయలు వెచ్చించి భారీ దేవాలయాన్ని నిర్మించి శనివారం నుండి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. అఖండ దీపారాధన ఆలయ ప్రవేశం, గణపతిపూజ, కలశస్థాపన, వాస్తు హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## బిజెపి నాయకుడు గోపీనాథ్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ కు అపూర్వ స్వాగతం

**పెనుకొండ నవంబర్ 16 ప్రభాతవార్త**



మందకృష్ణ మాదిగ కుస్వాగతం పలుకుతున్న అభిమానులు

పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ గోపీనాథ్ ఆధ్వర్యంలో జాతీయ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు శనివారం పట్టణంలో శ్రీకృష్ణదేవ రాయల వై జంక్షన్ వద్ద అపూర్వ స్వాగతం పలికారు. గోపీనాథ్ మాట్లాడుతూ మాదిగల జాతి కోసం మందకృష్ణ నిరంతరం కృషి చేశారని ఈ నేపథ్యంలోని ఆయనకు స్వాగతం పలకడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆయన కృషి చేశారని కొనియాడారు ఆరోజు డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించగా ఈనాడు మందకృష్ణ అమలు చేయడానికి నిరంతరం కృషి చేయడం హర్షనీయమన్నారు



మీడియాతో మాట్లాడుతున్న బిజెపి నాయకుడు గోపీనాథ్

## అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**కణేకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త:**

మండల కేంద్రం నందు సీజనల్గా అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారి ప్రసాద్ తెలిపారు. స్థానిక రోడ్డు బస్టాండ్ ఏరియా నందు మురికి కాలువలను శుభ్రపరించి అంటూ వ్యాధులు ప్రబలకుండా పంచాయితీ సిబ్బంది పనులు ప్రారంభించారు. మండల కేంద్రం నందు ఎలాంటి పారుశుద్ధ్యము రోడ్డు పై లేకుండా ఎప్పుటికప్పుడు తరలించే విధంగా టక్టర్లు వ్యానులు అందుబాటులో తెచ్చామన్నారు.



డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న కార్మికులు

## అపార్‌కు.. అపార కష్టాలు

**అగళి, నవంబర్ 16 ప్రభాతవార్త**

ఆటోమేటిక్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్‌రిజిస్ట్రీ పేరున ప్రభుత్వం ఎల్‌కెజి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థుల వివరాలను అపార్ కింద సేకరిస్తోంది. విద్యార్థులకు సంబంధించిన విద్యార్హతతోపాటు వారికి ప్రభుత్వం అందించే సంక్షేమం, తల్లికి వందనం, స్కాలర్‌షిప్‌లు తదితర వివరాలను అందులో పొందుపరుస్తారు. వారు చదివిన విద్యకుప ఉద్యోగానికి అర్హులో అందులోనేనిర్ణయిస్తారు. స్కూల్‌రికార్డుల్లో ఆధార్‌తోపాటు డేటాఫ్ భర్త్ తదితర వివరాల మేరకు వాటిని పాఠశాలలోల నమోదు చేసి 12 అంకెలతో ఒకకార్డును పంపిణీచేస్తారు. ఆకార్డుఉంటే ఆవిద్యార్థికి సంబంధించిన బయోడేటాతోపాటు ప్రభుత్వం అందించే సంక్షేమం, సబ్సిడిలు, స్కాలర్‌షిప్‌లు తదితర వివరాలను పొందుపరుస్తారు. స్కూల్ రికార్డుల మేరకు పేరు, పుట్టినతేది లేకపోతే వాటిని ఆధార్ అప్‌డేట్ చేయాలి. ఆధార్ అప్డేట్ కష్టంగా మారింది. స్కూల్ రికార్డుల్లో ఏదో ఒకటి తప్పు ఉన్నందున అపార్ చేయడం చాలా కష్టంగా మారింది. ఒక పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఉంటే వారిలో 10 మందికి మాత్రమే వారి పుట్టిన తేదీ, ఆధార్ వివరాలు, స్కూల్ రికార్డులు సక్రమంగా ఉంటాయి. మిగతా 90 మంది ఆధార్‌అప్‌డేట్‌చేసుకునే అపార్‌కార్డుచేసుకోవాలి, అపార్‌కార్డు చేయించుకోవడానికి ఉన్న ఆధార్‌సెంటర్లు పని చేయడం లేదు, సాంకేతిక సమస్య, సిబ్బంది సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అపార్‌కార్డుకు అపారమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ అపార్ కార్డు తయారు చేసే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆధార్‌సెంటర్‌లు లేనికారణంగాఅగళి మండలంలో అంతంతమాత్రంగా జరుగుతోందనివిద్యార్థులతల్లిదండ్రులు అంటున్నారు.

## వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం

**ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త**



శ్రీవారి ప్రాకారోత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ సంవత్సరం కర్తీక బహుళ పాడ్యమి శనివారం సాయంత్రం లక్ష్మీనరసింహుని ప్రాకారోత్సవం వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్షేత్రం గుండా గలగలపారే నీటి జలపాతాలను తిలకించి సంతోషంగా గడిపారు. కాగా ఉదయం శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 136 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం

**- వ్యక్తి అరెస్టు, కేసు నమోదు**

**ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త**



పట్టుబడిన కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లతో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్ర సిబ్బంది

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ స్టేషన్ పరిధిలోని విడపనకల్లు మండలం పెంచలపాడు గ్రామంలో దాడులు నిర్వహించి గ్రామానికి చెందిన దాసరి భార్గవరాముడు అనే వ్యక్తి నుండి 136 హైవార్డ్స చేర్స్ విస్కి కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్ర తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామి ఆదేశాల మేరకు నిర్వహించిన దాడుల్లో పట్టుపడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జ్యూడీషియల్ రిమాండ్‌కు ఆదేశించారన్నారు. ఈ దాడుల్లో ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ సుహాసిని, ఎస్‌ఐలు పోతులయ్య, నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- వాల్ పోస్టర్లను విడుదలలో జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు**

**ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త**



పోస్టర్లను విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఈనెల 27 నుంచి 30 వరకు జరిగే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సమాఖ్య జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎస్సీ హాస్టల్ ఆవరణంలో శనివారం సమాఖ్య స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా హనుమంతరాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లోవున్న డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకిచ్చిన హామీను అమలు చేయాలని కోరారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల్లో ఖాళీగావున్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహాసభలకు విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి చందు, కోశాధికారి రాజు, ఉపాధ్యక్షుడు లెనిన్, నాయకులు బెలుగుప్ప రాజేష్, కరుణాకర్, సాదిక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 20 లీటర్ల నాటుసారా స్వాధీనం

**గుంతకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న నాటుసారా, ద్విచక్రవాహనాన్ని చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

పట్టణ సమీపంలోని నాగసముద్రానికి వెళ్లే రహదారి వద్ద పులగుట్టపల్లి పెద్దతాండాకు చెందిన గొరమ రవినాయక్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 20 లీటర్ల నాటుసారా, మోటర్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ శివసాగర్ శనివారం తెలిపారు. ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ వెంకటేశం, ఎంటి సుశీలమ్మ, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్, కానిస్టేబుళ్లు సురేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల స్ఫూర్తి గ్రంథాలయాలకు వెలుగు

**తాడిమర్రి, నవంబర్ 16 ప్రభాతవార్త**

చరిత్ర పుటల్లో గ్రంథాలయాలకు వెలుగు రావడానికి ఉద్యమకారుల చైతన్యమే కారణమని లైబ్రేరియన్ శీనానాయక్ పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 3వరోజు గ్రంథాలయాల్లో ఉద్యమకారులైన అయ్యంకి వెంకట రమణయ్య, రంగనాథన్, పాతూరు నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీలు పాల్గొన్నారు. గ్రంథాలయ ఉద్యమాలు కొనసాగడానికి ఈ ముగ్గురు నాయకులు ఎంతో కృషి చేశారన్నారు. గ్రంథాలయాల్లోని కొన్ని విషయాలను ఈ ముగ్గురు నాయకులు ప్రజలకు చాటి చెప్పడం వల్ల గ్రంథాలయాల్లో ఉన్నటువంటి అక్షర ఉద్యమాలను వారు ఆచరించడంతో స్వాతంత్ర్యానికి ఊపిరి తెచ్చారన్నారు. గ్రంథాలయాలు పుస్తక బాండాగారాలుగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉద్యమకారుల చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## గ్రంథాలయ వారోత్సవాలలో ఉద్యమ నాయకులను స్మరించుట

**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త**



గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

మండలకేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం మూడవ రోజు గ్రంథాలయ ఉద్యమ నాయకులను స్మరించు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జయరాం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతున్న నేపథ్యంలో దేశ ప్రజలకు స్వాతంత్ర్యోద్యమం గురించి తెలియజేసేందుకు మహాత్మాగాంధీతో పాటు అనేక మంది గ్రంథాలయ ఉద్యమాకరుల త్యాగం మరువలేనిది అన్నారు. అందుకే మన రాష్ట్ర నేతలు అయినటువంటి పోలేపల్లి వెంగన్న శ్రేష్టి సూరి వెంకట నరసింహం పాతూరు నాగభూషణం, అడుసుమల్లి శ్రీనివాసరావు, అబ్బూరి రామకృష్ణారావు, అయ్యంకి వెంకటరమణయ్య, కాశీనాథుని నాగేశ్వరరావు వంటి ప్రముఖులను స్మరించుకోవడం మన సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, నాగలింగారెడ్డి, రవి, నారాయణ స్వామి, ఫనేష్‌కుమార్, ముత్యాలు, నాగేంద్ర, సిబ్బంది నాని స్వామి పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మందకృష్ణ మాదిగ

**- మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికిన సికెపల్లి అంబేద్కర్ ఉత్సవ కమిటీ**

**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త**



మందకృష్ణ మాదిగకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు, జాతీయ నాయకులైన మందకృష్ణ మాదిగ శనివారం, మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో 44వ జాతీయ రహదారి సమీపంలో అందరివాడు ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి మందకృష్ణ మాదిగ మాలలు వేసి, నమస్కరించారు. శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత పరిషత్‌లో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఎంఆర్‌పిఎస్ తోపాటుగా వీటి యొక్క అనుబంధ సంఘాల నాయకులతో కలిసి రిజర్వేషన్లు వర్గీకరణ అంశంపై చర్చించేందుకు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ బెంగుళూరు ఎయిర్ పోర్టు నుండి అనంతపురంకు 44వ జాతీయ రహదారిపై వెళ్తుండగా చెన్నేకొత్తపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దకు ఆయన కాన్వాయ్ వచ్చి, ఆగగానే అందరివాడు ఉత్సవ సొసైటీ సభ్యులు అలాగే ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యామద్దెల గ్రామానికి చెందిన ఎన్.నరసింహులు, ఆటో ముత్యాలప్ప, డీలర్ నరసింహులు, దామాజిపల్లి గ్రామానికి చెందిన ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు దబ్బల శ్రీరాములు, మెకానిక్ మల్లికార్జున, గంగాధర, ఆదినారాయణ, దబ్బల నరసింహులు, సిఎం నరసింహులు, సురేష్, చెన్నేకొత్తపల్లికి చెందిన రాచర్ల రామకృష్ణ, మురళీ, వార్డెన్ నారాయణ స్వామి, కమలమ్మ, మేడాపురం నారాయణ, వర్మలతోపాటు మరికొంత మంది పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలలో వివేకానంద కళాశాల విద్యార్థిని ప్రతిభ

**ధర్మవరం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**



క్విజ్ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులు

ఇటీవల ఆంధ్రప్రదేశ్ సిఐడి అధికారులు, ధర్మవరం పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ చట్టాల అవగాహన సదస్సులో నిర్వహించిన క్విజ్ పోటీలో శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థిని పావని, ప్రథమ బహుమతిని గెలుపొందడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణరెడ్డి ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కళాశాలలో చదువుతోపాటు క్రీడలు, వివిధ పోటీలకు కూడా తాము విద్యార్థులకు ప్రోత్సహించడం జరుగుతూనే ఉందని తెలిపారు. చదువుతోపాటు సమాజంలో ఏ విధంగా మెలగాలి అన్న విషయాలపై తాము తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం పావనిను కరస్పాండెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్‌తోపాటు ఏఓ రమేష్, అధ్యాపక బృందం బోధనేతర బృందం, కళాశాల విద్యార్థులు అభినందిస్తూ జీవితంలో మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## సీనియర్ సిటిజన్‌లకు శుభ వార్త.. డిపో మేనేజర్ సత్యనారాయణ

**ధర్మవరం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**



డిపో మేనేజర్ సత్యనారాయణ

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇక నుంచి సీనియర్ సిటిజన్ వారికి ఆర్టిసి బస్సులో 25 శాతంతో ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనను కూడా ప్రయాణించ వచ్చని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్ అనగా 60 సంవత్సరాలు వయస్సు దాటిన వారు ఆధార్, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు కార్డు, రేషన్‌కార్డు, సీనియర్ సిటిజన్ కార్డు ఉన్నవారు అందరూ అర్హులని తెలిపారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సీనియర్ సిటీజన్ వారు కూడా ఏ పిలో ఎక్కడైనా 25 శాతం రాయితీతో ప్రయాణం చేయవచ్చుని తెలిపారు. గతంలో కేవలం ఎక్స్‌ప్రెస్ పల్లె వెలుగులోనే అవకాశం ఉండేదని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం అన్ని బస్సులలో ప్రయాణించ ఏసే అవకాశం కల్పించారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయండి ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి

**పెనుకొండ నవంబర్ 16 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధికి సభ్యులు కృషి చేయాలని ఎంపీపీ గీతా రామ్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు శనివారం పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామాలలోని సర్పంచులు ఎంపీటీసీలు తమ అధికారాలు వినియోగించుకొని గ్రామాల అభివృద్ధికోసం పనిచేయాలని కోరారు గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు అందుతున్నాయని వాటిని సద్వినియోగ పరచవలసిన అవసరం సర్పంచులు ఎంపిటిసిలపై ఉందని గుర్తు చేశారు సమావేశంలో ఎంపీడీవో నరేష్ కృష్ణ మాట్లాడుతూ గ్రామాల లో ప్రజాప్రతి నిధులుకున్న అధికారాలను సద్వినియోగపర్చు కోవాలన్నారు ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయపరచుకొని అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు

హౌసింగ్ ఏఈ శ్రీనాథ్ మాట్లాడుతూ సకాలంలో పూర్తి చేసుకోవాలని కోరారు పూర్తయిన ఇళ్లకు వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు శశికళ రామాంజనేయు లు సర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ గీతా రామ్ మోహన్ రెడ్డి ఎంపీడీవో నరేష్ కృష్ణ

## గ్రంథాలయ సేవలు మరువలేనివి

**ధర్మవరం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**



గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు మరువలేనివని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ నగర్‌లోగల ప్రధాన గ్రంథాలయ శాఖలో ఈ నెల 14వ తేది నుంచి 20వ తేది వరకు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మూడవ రోజు గ్రంథాలయ వారోత్సవాల ఉద్యమకారుల చిత్రపటానికి శంకర్‌రెడ్డి, అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది, పాఠకులు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రంథాలయ అభివృద్ధి కోసం అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ ఎ స్పార్ రంగనాథ్, పాతూరు నాగభూషణం మొదలగువారు అహర్నిశలు కృషఙ చేశారని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి వల్లనే స్వాతంత్ర్య ఉద్యమం సమగ్రంగా ముందుకు తీసుకుపోవడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయాల వాటి ప్రాముఖ్యత అన్న అంశంపై వ్యాసరచన పోటీలను గ్రంథాలయంలో వివిధ పాఠశాల నుంచి 50 మందికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, శ్రీనివాసులు, గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణనాయక్, గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలను ఎండగడదాం

**- రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు**

**గుంతకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త**



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్‌గౌడ్

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఆ ఊసేఎత్తడంలేదన్నారు. దీంతో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు లేక లక్షల కోట్లు నష్టపోయారన్నారు. రైతు రుణమాఫీ పట్టించుకోకుండా కార్పోరేట్ శక్తులకు ఏడాదికి 19 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తున్నారని ఆరోపించారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన వందలాది మంది రైతులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రైతులకు ముందస్తు సాయంగా 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 26న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సురేష్, నాయకులు శివారెడ్డి, మహేష్, సురేంద్ర, రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి రామాంజినేయులుయాదవ్, చిరంజీవి, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**గుత్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**





అధికారులు మాట్లాడుతున్న దృశ్యం

ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, వారి రక్షణకై ఏర్పాటు చేసిన ప్రత్యేక చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని వక్తలు పేర్కొన్నారు. స్థానిక వసుధ ఫంక్షన్‌హాల్‌లో శనివారం సిబిసిఐడి శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐలు ప్రసాద్‌రావు, వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఎంఇఒ రవినాయక్, తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 17వ ఆర్టికల్‌లో ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రత్యేకంగా రక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మనిషి మనిషిగా గౌరవిస్తే చట్టాలు అవసరం లేదన్నారు. అయితే సమాజంలో ఎస్‌సి, ఎస్‌టిలకు ఏమైనా అన్యాయం జరిగితే ప్రభుత్వపరంగా తీసుకునే చర్యల గురించి వారు వివరించారు. అదేవిధంగా బాధితులకు అందే ప్రభుత్వ పరంగా నష్టపరిహారం తదితర అంశాలపై వివరించారు. ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమంపై ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తోందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ సహాయ సంచాలకులు రాధిక, ఎస్‌టి సెల్ రాష్ట్ర నాయకులు కోనేటి గోవిందు, శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, సంబంధిత అధికారులు, ఎస్‌సి, ఎస్‌టి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ స్కూల్ ప్రారంభించిన సిఎస్ఐ బిషప్

**గుత్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

పట్టణంలోని సిఎస్‌ఐ చర్చి చేత వసంత ఉత్సవాల వేడుకల్లో భాగంగా శనివారం చర్చి ప్రాంగణంలో వున్న ఎల్‌ఎం బాలికల పాఠశాలలో చిన్నారుల సౌకర్యార్థం ఎల్‌కెజి, ప్రైమరీ స్కూల్‌కు సంబంధించిన గదులను డయాసిస్ రాయలసీమ బిషప్ ఐజాక్ వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుపై వారి విద్యాభివృద్ధిపై తమ సంస్థ కట్టుబడి వుందన్నారు. అనంతరం దీర్ఘకాలికంగా చర్చిలో పాస్టర్లుగా పనిచేసిన వారిని కుటుంబీకులు ఘనంగా సత్కరించారు. అనంతరం శత వసంతోత్సవాల శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, మాజీ మంత్రి శమంతకమణి, వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, డయాసిస్ విద్యా విభాగం కార్యదర్శి రసెల్ కిరణ్, సాల్మన్, సురేంద్రబాబు, మనోరంజిత, జేమ్స్ వరప్రసాద్, కిరణ్‌సుశీల్‌కుమార్, మాధురిదేవి, షీబా కవిత, నీలిమ, ప్రేమ్‌కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుమడుగులో జోరుగా పారిశుద్ధ్య పనులు

విడపనకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త


ముళ్లచెట్లను తొలగిస్తున్న దృశ్యం

కద్లే గౌరమ్మ పండుగ సందర్భంగా వేల్పుమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా వున్న కంపచెట్లను జెసిబిల సాయంతో తొలగించారు. అలాగే గ్రామంలోని మురికి కాలువల్లో పేరుకపోయిన చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సి, బిసి కాలనీల్లో బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లించారు. రోగాల నివారణకు ఈ పనులు చేపట్టినట్లు సెక్రటరీ మునాఫ్ తెలిపారు. గ్రామ సర్పంచు తిప్పారెడ్డి మాట్లాడుతూ పండుగ సందర్భంగా గ్రామ అత్యంత శుభ్రంగా కనిపించేలా చూడాలని కోరారు. ఈ పనులకు సహకరించిన గ్రామస్తులు, పంచాయతీ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం - ఒకరు అరెస్ట్

విడపనకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త


స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న దృశ్యం

అనంతపురం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ మునిస్వామి ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారులు శనివారం మండలంలోని పెంచలపాడు గ్రామంలో నిర్వహించిన దాడుల్లో 136 మద్యం, టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో దాసరి భార్గవరాముడు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి ఉరవకొండ స్టేషన్‌లో కేసు నమోదుచేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, ఏసి ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ సుహాసిని, ఎస్ఐలు పోతులయ్య, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించిన అధికారులు

విడపనకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త


మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

మండలంలోని వి. కొత్తకోట గ్రామానికి చెందిన రైతు జొన్నగిరి మధుసూదన్ (43) ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మ హత్య చేసుకున్న విషాద సంఘటన గ్రామంలో చోటు చేసుకుంది. గత రెండేళ్లుగా పప్పు శనగ, కంది పంటలు సాగి చేసిన మధుసూదన్‌కు పంటలు సరిగా రాక 4.5 లక్షలు వ్యవసాయ రుణం భారంగా మారింది. దీంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న తహశీల్దార్, మండల వ్యవసాయాధికారి పెన్నయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాల కుటుంబానికి సహాయం చేస్తుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి హరికిషోర్, ఎంపిఇఓ అబ్దుల్‌కరీం, రైతులు విజయ్‌కుమార్, లక్ష్మిరెడ్డి, వలిసాబ్, పాల్గొన్నారు.

## మహిళా సెక్యూరిటీ గార్డ్‌పై దాడి.. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

గోరంట్ల, నవంబర్ 16 పభాతవార్త


పరిశ్రమ ముందు భాధితురాలితో కమ్యూనిస్టు నాయకులు

బూదిలి గ్రామంలోని శ్యాడిల్స్ పరిశ్రమలో విధుల నిర్వహణలో వున్న మహిళా సెక్యూరిటీ రాజేశ్వరిపై అదే పరిశ్రమలో సూపర్ వైజర్ త్రివేదిలాల్ దాడికి పాల్పడ్డారని స్థానిక పోలీసుసేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుల వివరాల మేరకు శనివారం ఉదయం దాడికి పాల్పడి చేతుల, మెడ, భుజాలపై రక్తగాయాలు చేశాడన్నారు. బాధితురారిపై జరిగిన సంఘటన వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు స్వర్ణలత, కొండా వెంకటేశులు దృష్టికి తేవడంతో బాధితురాలితో కలిసి స్థానిక పోలీసుస్టేషన్‌లో సిఐ అందుబాటులో లేకపోవడంతో ఎస్ఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై సిఐ స్పందిస్తూ ఖచ్చితంగా విచారించి మహిళా బాధితురాలికి న్యాయం చేస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం బాధితురాలితో కలిసి పరిశ్రమ వద్దకు చేరుకుని త్రివేదిలాల్ మహిళల పట్ల ప్రవర్తిస్తున్న తీరు ఈ రోజు మహిళా కార్మికులపై జరిపిన దాడి పూర్తి విషయాలు హెచ్ఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పరిశ్రమ క్రమశిక్షణ నిబంధనల ప్రకారం తప్పు చేసిన వారి మీద ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాజేశ్వరి మీద దాడికి పాల్పడిన త్రివేదిలాల్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఉద్యోగం నుండి తొలగించి మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## 3వ రోజు కొనసాగిన గ్రంథాలయ వారోత్సవాలు


గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త

జిల్లాకేంద్ర గ్రంథాలయం అనంతపురం 57వజాతీయగ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 3వ రోజు సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు జూనియర్స విభాగం ఆరు ఏడు తరగతులకు నేటి ఆధునిక సమాజంలో గ్రంథాలయాల ఆవశ్యకత, వాటి ప్రాముఖ్యత అను అంశం మీద నిర్వహజంచారు. సీనియర్ విభాగం 8, 9, 10 తరగతిలకు పోటీ పరీక్షలు గ్రంథాలయాల పాత్ర అనే అంశం మీద వక్తృత్వపు పోటీలు నిర్వహించడమైంది. న్యాయ నిర్ణేతగా జీవి.రమణ, రిటైర్డ్ హెచ్ఎం, షేక్ కంబదూరు నబి రసూల్, పి.శ్రీరాములు, రిటైర్డ్ టీచర్ జి.మధు రిటైర్డ్‌ఎంప్లాయిపాల్గొన్నారు. సాయంత్రం 6గంటలకు గ్రంథాలయ ఉద్యోమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట అను అంశం మీద రమ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో వక్తలుగా డాక్టర్ కిరణ్ కుమార్ లైబ్రేరియన్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, ధర్మవరం డాక్టర్ రమేష్ నారాయణ, రిటైర్డ్ లెక్చరర్ ఎస్ఎస్‌బిఎన్ కాలేజీ, వన్నూరప్ప, ఆర్టిఐ చైర్మన్ పాల్గొన్నారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## శంకరేశ్వరస్వామి దేవాలయంలో గతంలో మూడు సార్లు తవ్వకాలు

### - వారం రోజుల క్రితం మళ్లీ తవ్వకానికి రెక్కి

అగళి, నవంబర్ 16 ప్రభాతవార్త


శంకరేశ్వరస్వామి దేవాలయం

మండల కేంద్రమైన అగళి చెరువు సమీపంలో 900 ఏళ్లనాటి పురాతన శంకరేశ్వర దేవాలయం ఉంది. ఈ దేవాలయంలో పూజలు చేయిస్తే అంతా మంచే జరుగుతుందని, ధనవంతులు అవుతారని, దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని భక్తుల విశ్వాసం. అంతకంటే ముందుగా పురాతన మైన దేవస్థానంలో గుప్త నిధులు సంవృద్ధిగా ఉన్నయన్న ఉద్దేశ్యంతో గత 20 ఏళ్లలో ఇప్పటికీ మూడు సార్లు గుప్త నిధులకోసం తవ్వకాలు జరిపారు. గత ఆరు సంవత్సరాల క్రితం కొత్తగా గుప్త నిధుల కోసం హైదరాబాద్, కర్నూల్, అనంతపురం లాంటి ప్రాంతాల నుంచి వచ్చిన 8 మందిని పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఉన్నత వ్యక్తుల పలుకుబడితో సదరు కేసు నీరుగారిపోయింది.కొత్తగా వారం పది రోజుల్లో శంకరేశ్వర స్వామి దేవాలయం వద్ద గుప్త నిధుల తవ్వకం దారులు రెక్కి నిర్వహించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గతంలో పోలీస్‌కానిస్టేబుళ్లు సైతం గుప్త నిధుల తవ్వకంలో పాల్గొని ప్రాణాలు సైతం ముగ్గురు పోలీసులు పోగొట్టుకున్నారు. ఈ దేవుని ప్రభావం ఎక్కువ. గుప్త నిధుల తవ్వకానికి వచ్చిన వాళ్లలో దాదాపు ముగ్గురు పోలీసులు ఇతరాత్ర ఇద్దరు వ్యక్తులు గత 15ఏళ్లలో మృత్యువాత పడ్డారు. ఆ దేవుని మహిమ వల్ల చెడు కోరి వచ్చిన వారికి దేవుడు చెడు చేస్తారని ప్రజలు చర్చించుకున్నారు. గతంలో పోలీసులు సైతం గుప్త నిధుల తవ్వకంలో భాగస్వాములు అయ్యారంటే గుప్తనిధుల తవ్వకం దారులకు ఎంత దృష్టి ఉందో అర్థం అవుతోంది. తరచూ అమావాశ్య, పౌర్ణమి ముందు వెనుక రోజుల్లో ఇక్కడికి వచ్చి దేవాలయాల పరిసరాలను చూస్తు వెళ్తున్నారు. కర్ణాటక రాష్ట్రం గుప్త నిధుల తవ్వకాల ముఠా సైతం ఒకటి గతంలో ఇక్కడ తవ్వకాలకు ప్రయత్నించి విఫలమైంది. అక్కడ పూజలు చేయడం, తవ్వకానికి సంబంధించిన పరికరాలను తేవడం జరిగింది. పోలీసు కేసు నమోదైన బృందంలో తవ్వకానికి సంబంధించిన పరకరాలు సైతం పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. దేవాలయం మధ్యలో తవ్వకాలు జరిపి విఫలం అయ్యారు. ఒక్కసారి తవ్వకం జరుపుతున్నప్పుడు నాగుపాము బుసకొట్టడంతో గుప్తనిధుల తవ్వకం దారులు పలాయనం చిత్తగించారు. శంకరేశ్వర స్వామి దేవాలయంలో గుప్తనిధుల తవ్వకానికి ఈ బృందాలు తరచూ రెక్కిలు నిర్వహిస్తుంటారు కావున, ఇటీవల రెక్కి నిర్వహించారు కావున పోలీసులు అప్రమత్తంగా ఉండి నైట్ బీట్‌లను పెంచి గస్తీని పెంచాలని మండల ప్రజలు కోరారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

రామగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త


గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

రామగిరి గ్రంథాలయ శాఖలో 57వ గ్రంథాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా పరిటాల అక్షరానిధి ట్రస్ట్ సభ్యులు పరందామయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు పేపర్ శ్రీనివాసులు, బి.మనోహర్, వి.నాగరాజు, కె.మల్లికార్జున, కె.సురేష్, తిరుపాల్ విచ్చేశారు. మొదటగా కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యనకి వెంకటరమణయ్యని, గాడిచార్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం పరందామయ్య మాట్లాడుతూ.. ప్రజలను విజ్ఞాన వంతులను చేసి చైతన్య వంతులను చేసేందుకు గ్రంథాలయ ఉద్యమం ఉపయోగపడిందని, గ్రంథాలయోద్యమ పితామహునిగా పేరొందిన అయ్యంకి వెంకటరమణయ్య ఈ ఉద్యమాన్ని ప్రారంభించారని తెలియజేశారు. స్వాతంత్ర్య సమరంలో గ్రంథాలయ ఉద్యమము కూడా భాగం అని తెలియజేశారు. అలాగే వక్తలు మాట్లాడుతూ.. ఈ గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, ఈగ్రంథాలయాన్ని ఇంకాఅభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తాం అని తెలియజేశారు. అక్షరంతోనే మార్పు సాధ్యమని ప్రతి ఒక్కరు చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేష్, రామాంజినేయులు, విద్యార్థిని, విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## చౌకధాన్యపు డీలర్లకు బకాయిలు చెల్లించండి

తాడిమర్రి, నవంబర్ 16 ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత చౌకధాన్యపు డిపోల్లో నిత్యావసర సరుకుల పంపిణీ అస్తవ్యస్థంగా ఉంది. గతంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో డీలర్లుగా ఉన్న కొంతమంది బఫర్ స్టాక్‌ను రెవెన్యూ అధికారులకు అందజేయకపోవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తి స్థాయిలో నెరవేరడం లేదు. చాలా మందికి 15 రోజులు ముగిసినా బియ్యం, జొన్నలు, చెక్కెర, కందిబేడలు, అందడం లేదు. ఇవేమని ప్రశ్నిస్తే గతంలో డీలర్లు స్టాక్‌ను నూతన డీలర్లు చూపిస్తున్నారని, దీంతో కొత్త డీలర్లు ద్వారా ప్రజలకు చేరాల్సిన నిత్యావసర సరుకుల పంపిణీలో గందరగోళంగా ఉ న్నాయి. పాత స్టాక్‌ను ఇప్పటికీ ఎందుకు ఇవ్వలేదని ప్రజలు ప్రశ్నిస్తే ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన కమిషన్ ఇవ్వడం లేదని, వెంటనే చెల్లిస్తేనే బఫర్ స్టాక్‌ను వారికి ఇస్తామని మెలిక పెడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్‌చొరవ తీసుకుని ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పాత డీలర్లకు కమిషన్ బకాయిలు చెల్లించి బఫర్ స్టాక్‌ను కొత్త డీలర్లకు స్వాధీనంచేసుకునేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే చాలా మంది రేషన్‌కార్డు దారులు స్టోర్లచుట్టూ తిరుగుతున్నా స్టాక్ అయిపోయిందని డీలర్లు దాటిస్తున్నారు. కేవలం ఒక వ్యక్తి వేలి ముద్ర వేస్తేనే డీలర్లు ప్రజలకు రేషన్ చెవ్వాల్సి ఉంది. ఇటువంటి పద్ధతికి స్వస్థి పలికి ప్రతి డీలర్‌సొంతంగా ప్రజలకు రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో కంటిన్యూగా 15 రోజులపాటు బియ్యం, చెక్కెర ఇచ్చేవారని, ఇప్పుడు కేవలం 15 రోజులకుగాను 3 రోజులు మాత్రమే ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహిస్తున్నారు. దీంతో ప్రజలు కార్డుదారులు స్టోర్ల చుట్టూ తిరగాల్సి వస్తోందని, ఈ పద్ధతిని మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

## గొడవలకు దూరంగాఉండండి

### - సమస్యలు ఉంటే పోలీసులకు తెలపండి
### - ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

ధర్మవరం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త


ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

గొడవలకు దూరంగా ఉండి ప్రశాంతంగా జీవించాలని ధర్మవరం రూరల్ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ధర్మవరం మండలం సీతారాంపల్లిలో గ్రామ సభ ఏర్పాటు చేసి, గొడవలకు దూరంగా ఉండాలని, ఏదైనా సమస్యలు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పేకాటకు దూరంగాఉండాలని, మద్యానికి బానిస కాకూడదని అంతేకాకుండా సైబర్ క్రైమ్‌పైన అవగాహన పెంచుకోవాలని ప్రజలకు సూచించడం జరిగిందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది సీతారాం పల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాగునీటి సౌకర్యం కోసం రూ.10లక్షల విరాళం

### భక్తుల దాహార్తి తీర్చడమే దాతల సంకల్పం.

రాయదుర్గం, నవంబర్ 16 ప్రభాతవార్త:


ఆలయం వద్ద భూమిపూజ చేస్తున్న దృశ్యం.


ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందిస్తున్న పార్వమ్మ.

మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో వెలసిన విప్రమలై లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద భక్తాదులకు తాగునీటి సౌకర్యం కోసం రూ.10లక్షల విరాళం ఇచ్చేందుకు రాయదుర్గం పట్టణానికి చెందిన డాక్టర్ ఎల్లప్పగారి సతీమణి వాల్మీకి ఎపార్వతి(డ్రైవర్ వరాంపల్లి కుమార్తె)ట్యాంకు నిర్మాణానికి ఆయ్యే ఖర్చు భరిస్తామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆలయం వద్ద తాగునీరు సౌకర్యం లేక భక్తాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ విజ్ఞప్తి మేరకు వారు ముందుకొచ్చి ట్యాంకు నిర్మాణానికి సంకల్పించారు. పార్వతమ్మ తోపాటు కుటుంబ సభ్యులు వాల్మీకి రవి కూడా పాల్గొన్నారు. ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ కూడా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బిఎన్.తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారులు ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, జిఎన్.నరసింహులు, కార్యదర్శి గురురాఘవవేంద్రప్రసాద్, గుర్నాథ్‌రెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్‌సీడీ సర్వే, స్కూల్ హెల్త్ కార్యక్రమం పర్యవేక్షణ

### - మోపిడి గ్రామంలో పర్యటించిన రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ, హెల్త్ ఎడ్యుకేటర్

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త


మోపిడిలో ఎన్‌సీడీ సర్వేను పర్యవేక్షిస్తున్న రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ, హెల్త్ ఎడ్యుకేటర్

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు నిర్వహిస్తున్న ఎన్‌సీడీ సర్వే, స్కూల్ హెల్త్ కార్యక్రమాన్ని శనివారం రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలకు పలు సూచనలు చేశారు. ఎన్‌సీడీ సర్వేను వేగవంతం చేయాలని మధుమేహం ఓరల్ క్యాన్సర్ రొమ్ము లాంటి జబ్బులకు గుర్తించడానికి సర్వే ఉపయోగపడుతుందని కనుక సర్వే పక్కాగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రీయ బాలసురక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, ఏఎన్ఎం అనూష, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియ హెబ్సిబా, అంగన్‌వాడీ కార్యకర్త రమాదేవి, అశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళకు బి పాజిటివ్ రక్తాన్ని దానం చేసిన ఇద్దరు వ్యక్తులు

### - దాతలు, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్‌కు కృతజ్ఞతలు తెలిపిన రోగి కుటుంబీకులు

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త


రక్తదాతలతో ఆర్గనైజేషన్ సభ్యులు

పట్టణంలోని ఎన్.జానకిరామయ్య (చౌదరి) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓబుళమ్మ అనే రోగికు శనివారం వజ్రకరూరు మండలం పీసీ ప్యాపిలి గ్రామానికి చెందిన దాతలు వెంకటేష్, విజయ్‌కుమార్ తమ బి పాజిటివ్ రక్తాన్ని దానం చేశారని గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ తెలిపారు. రోగికు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తాన్ని ఎక్కించాల్సి రావడంతో రోగి కుటుంబీకులు గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ సభ్యుడు చిరంజీవిను సంప్రదించగా దాతలకు విషయాన్ని తెలియజేయడం జరిగిందన్నారు. దీంతో దాతలు వెంకటేష్, విజయ్‌కుమార్ గోపి బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేశారన్నారు. అడిగిన వెంటనే రక్తదానం చేసిన దాతలు, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్‌కు రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

### - ఉరవకొండ శాఖా గ్రంథాలయం అధికారి వై.ప్రతాపరెడ్డి

ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త


గ్రంథాలయం ఉద్యమకారుల చిత్రపటాలవద్ద నివాళులర్పిస్తున్న గ్రంథాలయం అధికారి వై.ప్రతాపరెడ్డి

గ్రంథాలయం ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని పట్టణంలోని శాఖా గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి అన్నారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు శనివారం గ్రంథాలయం ఉద్యమకారులు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అధికారి వై. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలు ఏర్పడటానికి కారణమైన వారి గూర్చి తెలుసుకొని గ్రంథాలయాలను వినియోగించుకోవాలన్నారు. నవంబర్ 20 వరకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రబి వేరుశనగ విత్తనం కోసం నమోదు చేసుకోండి

బెలుగుప్ప, నవంబర్ 16 ప్రభాతవార్త

బోరు బావుల కింద వేరుశనగ పండించే రైతులు సబ్సిడిపై వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి పృద్వీసాగర్ తెలిపారు. బెలుగుప్ప మండలానికి బోరు బావుల కింద వేరుశనగ వేసుకునే రైతుల కోసం 300 క్వింటాళ్లు కేటాయించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 40 శాతం సబ్సిడిపై వేరుశనగ విత్తనాన్ని పంపిణీ చేస్తుందన్నారు. ఒక క్వింటా పూర్తి ధర రూ.960 కాగా 40 శాతం రాయితీ రూ.3840 పోను రైతు వాటాగా రూ.5,760 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బోరుబావి కరెంట్ కనెక్షన్ రషీదు తీసుకొని విత్తనాలను పొందవచ్చని తెలిపారు.

## మందకృష్ణను కలిసిన రాము

కంబదూరు, నవంబర్ 16 ప్రభాతవార్త


మందకృష్ణ మాదిగను పూలమాలతో సత్కరిస్తున్న రాము

మాదిగల ఆత్మీయ సదస్సుకు అనంతపురం పట్టణానికి విచ్చేసిన ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కంబదూరు మండలం తిమ్మాపురం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల చైర్మన్ రాము శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాఎస్సీ వర్గీకరణ కీలక భూమిక పోషించిన మందకృష్ణ, మాదిగను అభినందిస్తూ ఆయనకు పూలమాలతో సన్మానించారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆర్డిఓ

కంబదూరు, నవంబర్ 16 ప్రభాతవార్త


రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నారాయణ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆర్డిఓ వసంత్‌బాబు

మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన హరిజన నారాయణ (తిమ్మాపురం ప్రైమరీ స్కూల్ కమిటీ చైర్మన్) అనునతడు బోయల పల్లి- కామక్కపల్లి గ్రామాల మధ్య గురువారం జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడిన బెంగుళూరు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గతంలో తల్లిని కోల్పోయిన చిన్నారులు ఇటీవల తండ్రి నారాయణరోడ్డుప్రమాదలో గాయపడిన ఆసుపత్రి పాలు కావడంతో చిన్నానరులు అనాథలయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కళ్యాణదుర్గం ఆర్డిఓ వసంత్‌బాబు శనివారం తిమ్మాపురంకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని అధికారులు బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. వారిని నిరుపేద కుటుంబం కావడంతో ఆ గ్రామస్తులు అందరి సహకారంతో 2 లక్షల రూపాయలను విరాళం రూపంలో సేకరించారు. చిన్నారులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలని గ్రామస్తులు విజ ప్తి చేస్తున్నారు. ఆర్డిఓ వెంట కంబదూరు మండలం తహశీల్దారు బాలకిషన్, ఇతర అధికారులు స్థానిక నాయకులు ఉన్నారు.

## రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీ

బెలుగుప్ప, నవంబర్ 16 ప్రభాతవార్త


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యం

ఆమిదాల గ్రమం నుంచి రాయదుర్గానికి మోటార్ సైకిల్‌లో వెళ్తున్న అక్కన్న(35), అజయ్‌లు బెలుగుప్ప టౌన్ నుంచి గుండ్లపల్లికి పోవు రహదారి మీద పెట్రోల్ బంక్ దాటిన తర్వాత పొలం పనులు ముగించుకొని ఎదురుగా వస్తున్నటువంటి బెళుగుప్ప తండా గ్రామానికి చెందిన తిప్పేస్వామినాయక్(43) మోటార్ సైకిల్ ఎదురెదురుగా గుద్దుకొని సదరు అక్కన్నకు తలకు బలమైన గాయాలు తగిలాయి.

## ప్రభుత్వ నౌకర్ల సంఘం అధ్యక్షులుగా రవికుమార్ హెచ్‌వి ఎన్నిక

పావగడ, నవంబర్ 16 ప్రభాతవార్త


రవికుమార్‌ను అభినందిస్తున్న దృశ్యం

పావగడ తాలూకాలోని ప్రభుత్వ నైకర్ల సంఘం అధ్యక్షులుగా రవికుమార్ హెచ్‌వి ట్రెజర్‌గా శేఖర్‌బాబు, రాజ్యపరిషత్ మెంబర్‌గా గంగాధర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాంబాబు తెలిపారు. మొత్తం 33 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషుల ఓటర్లు 30, మహిళా ఓటర్లు ముగ్గురు ఉన్నారు. అధ్యక్ష స్థానానికి రవికుమార్ హెచ్‌వి.యతికుమార్‌లు నామినేషన్ దాఖలు చేయగా రవికుమార్‌కు 30 ఓట్లు రాగా యతికుమార్‌కు ఒకే ఒక్క ఓటు రావడంతో అత్యధిక ఓట్లతో రవికుమార్ అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నాడు. ట్రెజరర్ స్థానానికి శేఖర్ బాబు, రామాంజినేయులు నామినేషన్ దాఖలుచేయగా శేఖర్‌బాబుకు 31 ఓట్లు వచ్చాయి. రామాంజినేయులుకు ఒక్క ఓటు కూడా రాకపోవడం వల్ల శేఖర్‌బాబు ట్రెజరర్ స్థానాన్ని శేఖర్ బాబు కైవసం చేసుకున్నారు. రాజ్యపరిషత్ మెంబర్‌గా గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ.. తాను విజయానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నైకర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వారి అభిమానులు బాణసంచా కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## గృహ నిర్మానానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

రామగిరి, నవంబర్ 16 ప్రభాతవార్త

మండలంలో ఇళ్లు లేని నిరుపేదలు ప్రభుత్వం అందించే గృహ నిర్మానానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఇన్‌చార్జ్ ఏఈ హరినాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకునే వారు వారి సచివాలయ పరిధిలోగల ఇంజినీరింగ్ అసిస్టెంట్లను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. రేషన్, ఆధార్‌కార్డులు, ఫోన్ నెంబర్‌తో సహా వెళ్లి వివరాలు ఇవ్వాలన్నారు.

## పాల్తూరులో కబడ్డీ పోటీల్లో ఉద్దేహల్ జట్టు విజేత

విడపనకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త


బహుమతి అందచేస్తున్న దృశ్యం

మండలంలోని పాల్తూరు గ్రామంలో గజగౌరీ ఉత్సవాల సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ఉద్దేహల్ జట్టు విజేతగా నిలిచింది. రెండవ బహుమతి పాల్తూరు జట్టు దక్కించుకుంది. గెలుపొందన విజేత, రన్నరప్ జట్లకు సిఐ చిన్నగౌస్, పాల్తూరు ఎస్ఐ మురహరి, పోలీసులు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు పోలీసు అధికారులను అభినందించారు.

